ప్రజాశక్తి
సోమవారం 20 మార్చి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నష్టం తెచ్చిన వర్షం

బూజుపడుతున్న మిర్చి, నేలవాలుతున్న మొక్కజొన్న పంటలు

దుగ్గిరాల మండలంలో నేలవాలిన అరటి తోటలు.. పెదకూరపాడులో బూజు పడుతున్న మిర్చి కాయలు (ఇన్‌సెట్)

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

అకాల వర్షాలతో చేతికంది వచ్చిన పంటలు నీటి పాలవుతున్నాయి. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మూడ్రోజులుగా మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో కళ్లాల్లో ఆరబోసిన మిర్చి తడిసింది. కొన్ని ప్రాంతాల్లో మిర్చి రంగు మారింది. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మిర్చి పంటకు నష్టం వాటిల్లింది. అయితే కళ్లాల్లోని పంట దెబ్బతిన్నా పరిహారం రాదని అధికారులు చెబుతున్నారు.

గుంటూరు రూరల్ మండలం గొర్లవారిపాలెంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన మిర్చి రైతులు మాట్లాడుతూ తమకు మిర్చి పంట పండించడానికి ఎకరానికి సుమారు రూ.లక్షన్నర నుంచి రూ.రెండు లక్షల వరకు ఖర్చుయిందని, వర్షాల వల్ల తాము పూర్తిగా నష్టపోయామని, ప్రభుత్వం నుంచి స్పందనేమీ లేదని వాపోయారు. గతంలో సబ్సిడీ మీద పట్టాలిచ్చే వాళ్లని నాలుగేళ్లుగా ఇవ్వలేదని అన్నారు. పంటంతా తడిసిపోయి బూజు పట్టేలా ఉందని, కాయలు రంగు తిరిగిపోయాయని దళారులు చాలా తక్కువ అడుగుతున్నారని వాపోయారు. పొగాకు రైతులు మాట్లాడుతూ తమ పంటా తడిసి

2లో

పొలాల్లో రైతు సంఘం పరిశీలన

ప్రజాశక్తి-తెనాలి

అకాల వర్షాలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. ఐతానగర్, నేలపాడు ప్రాంతాల్లో జొన్న, మొక్కజొన్న పైర్లను నాయకులు ఆదివారం పరిశీలించారు. రైతులు మేకల చిట్టిబాబు, పాటిబండ్ల వీరయ్య తదితరులు తమ ఆవేదనను సంఘం నాయకుల ఎదుట వెళ్లబోసుకున్నారు. వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని, తెగుళ్లు అంశించే ప్రమాదం ఉందని వాపోయారు. అనంతరం సాంబిరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులు ధాన్యాన్ని భద్ర పరుచుకోవటానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం రబీలోనూ దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని అన్నారు. ఎకరారూ రూ.20-25 వేల వరకూ పెట్టుబడి పెడుతున్న రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కొల్లిపర మండలంలో దాదాపు ఐదు వేల ఎకరాల్లో పసుపు దిగుబడి కళ్లాల్లోనే ఉందన్నారు. గతంలో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు టార్పాలిన్‌లను రాయితీపై అందించేవారని గుర్తు చేశారు. ఇప్పటికైనా అదికారులు స్పందించి రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. పరిశీలనలో నాయకులు గద్దె అంజయ్య, గొరికపూడి శ్రీను, కడియాల చిన్నారి పాల్గొన్నారు.

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

అప్పుల బాధలు తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన కౌలురైతు ఆదివారం మృతి చెందాడు. మండలంలోని అబ్బూరుకు చెందిన వలపర్ల అప్పారావు (39) మూడేళ్లుగా మూడెకరాలను కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి సాగు చేస్తున్నాడు. పెట్టుబడి కోసం ఎనిమిది మంది వద్ద సుమారు రూ.6 లక్షల వరకూ అప్పు చేశాడు. అయితే దిగుబడులు సరిగా రాకపోవడం, పంటకు సరైన ధరలు లేకపోవడంతో అప్పులు తీర్చలేకపోయాడు. ఈ క్రమంలో తీవ్ర మానసికవేదనకు గురై ఈ నెల 16వ తేదీన తన ఇంట్లోనే పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటి నుండి గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చికిత్స పొందుతున్న అప్పారావు ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లల ఉన్నారు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

3 లో
మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో సిపిఎం, సిపిఐ నాయకులు

చలో అసెంబ్లీపై నిర్బంధం

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యకర్తలకు నోటీసులు - మంగళగిరిలో వామపక్ష నాయకుల అరెస్టు

గ్రానైట్ అక్రమంగా తరలింపు

ప్రజాశక్తి - ఈపూరు

పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీ

గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను అధికారులు శనివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ సిఐ లక్ష్మారెడ్డి వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా మార్టూరు నుండి మహారాష్ట్రకు గ్రానైట్‌ను లారీల్లో తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న విజిలెన్స్, మైనింగ్ శాఖాధికారులు పల్నాడు జిల్లా ఈపూరు మండలంలోని అంగలూరు వద్ద ఐదు వాహనాలను నిలిపేసి తనిఖీలు చేశారు. వాటిల్లో గ్రానైట్‌ను గుర్తించి ఈపూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రెండు లారీలకే బిల్లులు ఉన్నాయని, మిగతా వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్నారని, అధిక లోడునూ కలిగి ఉన్నాయని అధికారులు తెలిపారు. వీటిపై కేసు నోమోదు చేశారు. ఈ వాహనాలపై రూ.25-30 లక్షల వరకూ జరిమానా విధించే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

గుంటూరులో వర్ధంతి సభలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

మల్లు స్వరాజ్యానికి ఘన నివాళులు

4,5 లో
నరసరావుపేటలో నివాళులర్పిస్తున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆంద్ర మాల్యాద్రి, ఇతర నాయకులు

రాజ్యాంగ స్ఫూర్తితో సబ్‌ప్లాన్ చట్ట అమలు

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి డిమాండ్

మతోన్మాద దాడులు, హక్కుల పరిరక్షణ, అమలు కోసం విజయవాడలో రేపు నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

దళితులపై మనువాద, మతోన్మాద బిజెపి దాడులను అరికట్టాలని, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ, అమలు కోసం విజయవాడలోని ధర్నాచౌక్‌లో మంగళవారం నిర్వహించే నిరసనను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి పిలుపునిచ్చారు. వడ్డేశ్వరం బైపాస్‌లోని కెబి భవన్‌లో కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్, వ్యవసాయ కార్మిక, దళిత, గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ

2లో

నివాళులర్పిస్తున్న విజయ్ కుమార్ తదితరులు

సిపిఎం అభిమాని అప్పారావు మృతి

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలోని సంతగుడిపాడు గ్రామానికి చెందిన సిపిఎం అభిమాని ఆకుల అప్పారావు (72) ఆదివారం గుండెపోటుతో మతి చెం దారు. శనివారం వ్యక్తిగత పనులపై గుంటూరు వెళ్లిన ఆయన ఆదివారం తెల్లవారుజామున నరసరావుపేట నుండి ద్విచక్ర వాహనంపై సంతగుడిపాడు వెళుతుండగా నరసరావుపేట మండలం ఇక్కుర్రు సమీపంలోకి రాగానే గుండె పోటు రావడంతో ద్విచక్ర వాహనంపై నుండి పడి అక్కడికక్కడే మతి చెందారు.గమనించిన స్థానికులు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకష్ణ, జిల్లా కమిటీ సభ్యురాలు డి.శివకుమారి అప్పారావు మతదేహాన్ని సందర్శించి మతదేహంపై సిపిఎం జెండా కప్పి ఘన నివాళులర్పించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆకుల అప్పారావు సుదీర్ఘ కాలం పార్టీ సభ్యునిగా కొనసాగారని నరసరావుపేట డివిజన్ రైతు సంఘం సభ్యునిగా కొనసాగుతూ సంతగుడిపాడు గ్రామ రైతాంగ సమస్యలపై పోరాటం చేశారని కొనియాడారు. నరసరావు పేట పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్, మండల నాయకులు కామినేని రామారావు, బండారుపల్లి నాగేశ్వరరావు, సాధు వెంకాయమ్మ, సరికొండ వెంకటేశ్వరరాజు సీనియర్ నాయకులు బి.ఆంజ నేయ రెడ్డి,మెట్టు కోటిరెడ్డి, జి.చిన్నపరెడ్డి, పి.రామారావు, భగత్ సింగ్ భవన నిర్వహణ కమిటీ సభ్యులు కమిటీసభ్యులు సరికొండ రామకష్ణంరాజు, శేషంరాజు, సుబ్బరాజు,ఎం శ్రీని వాస రెడ్డి, నియోజకవర్గ టిడిపి భాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నాయకులు పులిమి రామిరెడ్డి, వనిపెంట పిచ్చిరెడ్డి, ఆదిబాబు, సిపిఐ, వైసిపి నాయకులు నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. సిపియం అభిమానిగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

భవన నిర్మాణ కార్మికునికి పరామర్శ

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండల కేంద్రం రొంపిచర్లకు చెందిన పల్నాడు భవన ,ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకుడు పూజల వెంకటేశ్వర్లు (తాపీ మేస్త్రి) పనిచేస్తూ ప్రమాదవశాత్తు జారి పడి వెన్నుముకకు గాయమై వైద్యుల సూచన మేరకు చికిత్స పొందుతున్న నేపథ్యంలో పూజల వెంకటేశ్వర్లను పల్నాడు జిల్లా భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ ఆదివారం పరా మర్శించారు. ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

సీతానగరంలో మౌలిక సదుపాయాలు కల్పించండి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి సీతానగరం 20వ వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే కరోడ్ల నిర్మాణం చేపట్టాలని, డ్రెయినేజీ వ్యవస్థ సరి చేయాలని, తాగునీరు పైపులైన్ ఏర్పాటు చేయాలని, వీధిలైట్లు అన్ని ప్రాంత్లా వెలిగే విధంగా చూడాలని స్థానికులు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇట్టా భాస్కర్, జి.నాగేశ్వరరావు, భాస్కర్, టి.గోపి, ఎస్.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పడిపోయిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి - రొంపిచర్ల

మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలులకు మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తమైంది. ఎడ్వర్ట్ పేట, కొత్తపల్లి, చాకలికుంటతండా గ్రామాల్లో 80 విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. దీని ప్రభావం వలన మండలంలో ఎడ్వర్ట్ పేట, కొత్తపల్లి, చాకలికుంటతండా, వి.రెడ్డిపాలెం తదితర గ్రామాలలో సరఫరా నిలిచింది. పడిపోయిన విద్యుత్ స్తంభాలను నరసరావుపేట విద్యుత్ శాఖ ఎడిఇ వెంకటేశ్వరరెడ్డి ఆదివారం పరిశీలించారు. విద్యుత్ శాఖకు రూ.20 లక్షల నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు. మరమ్మతులతోపాటు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరిస్తున్నామన్నారు.

అధ్యాపకుడు పులుగు దీపక్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నేషనల్ కాన్ఫరెన్స్ లో భాగంగా ఈ నెల 17,18 తేదీ ల్లో ఆచార్య నాగార్జున యూని వర్సిటీ డిపార్టుమెంట్ ఆఫ్ మ్యాథ్‌మెటిక్స్ 'అడ్వా న్సస్ ఇన్ మ్యాథమెటికల్ సైన్సెస్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్' నిర్వహిం చింది.ఆంధ్రప్రదేశ్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు కృష్ణాజిల్లా విస్సన్న పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్కల అధ్యా పకుడు పులుగు దీపక్ హాజరై, పేపర్ ప్రజెం ట్ చేశారు. 18 వ తేదీన జరిగన కార్య క్రమంలో ఎన్ఐటి వరంగల్ డిపా ర్టుమెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ లో ప్రొఫెసర్ డాక్టర్ కాశీ విశ్వ నాథం, నేషనల్ కాన్ఫరెన్స్ డైరె క్టర్ బావనరి సత్యనారాయణ, శ్రీ వెంక టేశ్వర యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ ప్రొఫె సర్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్టేట్ మ్యాథమెటికల్ సైన్సెస్ (ఎపిటి ఎస్ఎంఎస్) జనరల్ సెక్రె టరీ జయ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దీపక్ ను సన్మానించారు. కాశీ విశ్వనాథం మాటా్లడుతూ తన శిష్యుడు సమాజంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవడం, తనకు సన్మానం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. దీపక్ మాట్లా డుతూ తాను ఏ స్థాయికి ఎదిగినా ఎల్లప్పుడూ తన స్థానం గురువు కాళ్ల దగ్గరేనని అన్నారు.

నాయకులకు పోలీసుల నోటీసులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండల సిపిఎం పార్టీ నాయకులు బోట్ల రామకష్ణను ఆదివారం రాత్రి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అంగ న్వాడీల సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడకు సోమవారము జరిగే కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ప్రజాశక్తి-అమరావతి

ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని ప్రజా సంఘాలు,వామపక్షాలు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డు కునేందుకు అక్రమ అరెస్టులు హౌస్ అరెస్టులు చేయడం విడ్డూరమని సిపిఎం మండల కార్యదర్శి సూరిబాబు అన్నారు. చలో అసెంబ్లీ కార్యక్రమా నికి వెళ్ళవద్దని అర్ధరాత్రి పూట సిపిఎం పార్టీ నాయకులకి స్థానిక పోలీస్ వారు నోటీసులు జారీ చేశారని బి.సూరిబాబు అన్నారు ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం పోరాటాలు చేసే కార్యకర్తలకు నోటీసులు ఇవ్వటంపై తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్ని ఎన్ని అడ్డంకులు కల్పించిన చలో అసెంబ్లీ కార్యక్రమం విజయవంతం జరిగిందని ఆయన అన్నారు.

ప్రజాశక్తి-నరసరావుపేట

విజయవాడ మహాధర్నాకు ప్రభుత్వ అను మతులు లేవని ధర్నాకు వెళితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తూ సిఐటియు నాయకుడు సిలార్ మసూద్ కు 1 వ పట్టణ పోలీసులు ఆదివారం నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ పోలీసుల తీరు దుర్మార్గమన్నారు. సమస్యలపై ఉద్యమిస్తుంటే శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా భద్రత కల్పించాల్సిన పోలీసులు నిరసనను అడ్డుకోవడం సరికాదన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-క్రోసూరు



విద్యార్థులు చదువుకునే రోజులు... చేసే అల్లరి... స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు... వారితో కలిసి ఆడిన ఆటలు... చిన్న చిన్న గ్యాంగ్?లు... అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 25 ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.... స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. 1992-97 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు. వాట్సప్ వేదికగా గత మూడు నెలల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఒకరోజు ముందుగానే గ్రామాలకు చేరుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం మతి చెందిన గురువులు, స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు.పాఠశాల కు ఫర్నిచర్ అందించారు. ఎన్ వి భావప్రసాద్ పూర్వ ప్రధానోపాధ్యులు జీ వేంకటేశ్వర్లు,జే సీ రామకోటి రెడ్డి,ఏ. కేశివా రెడ్డి,జీ వాసు దేవరావు, వై అబ్రహం లింకన్, జీ రామకష్ణం రాజు, సోమనాథ్,వై విజయ లక్ష్మి, బి శకుంతల ప్రధానోపాధ్యులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

సగర సంఘం ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి మహాలక్ష్మమ్మ చెట్టు సగర కమ్యూనిటీ హాల్ వద్ద నుండి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగే సగర ఆత్మీయ సమ్మేళనం, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు సన్మాన సౌగం ధంలకు సగరులు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ముఖ్యఅతిథిగా టీటీడీ పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులు తాడిశెట్టి మురళీమోహన్ హాజరై ర్యాలీని ప్రారంభించారు.

నష్టం తెచ్చిన వర్షం

(మొదటి పేజీ తరువాయి)

నష్టాల్లో పడ్డామని అంటున్నారు. పంట నష్టంపై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖల నుంచి ప్రభుత్వం నివేదిక కోరింది. సోమవారం నుంచి నష్టం వివరాలు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. రెండు జిల్లాల్లో 15 మండలాల్లో మొక్కజొన్న, వరి, మినుము, మిర్చి పంటలు దెబ్బతిన్నాయని సమాచారం అందింది. మరోవైపు పల్నాడు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఆదివారం వడగళ్ల వానతో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. చివరి కోతలకు సిద్ధంగా ఉన్న మిరప కాయలు కూడా తడిసి రంగు మారే ప్రమా దం ఉందని రైతులు వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో శనగ, కంది, మినుము పెసర పంటలు కూడా దెబ్బతిన్నాయి. బెల్లంకొండ మండలంలో భారీ వర్షం, ఈదురు గాలు లకు నిమ్మ మునగ తోటలు, టమాట, మామిడి తోటలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. రబీ సీజన్లో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, మినుము పెసర తదితర పంటలకు నష్టం వాటిల్లింది. కొన్నిచోట్ల కోతలకు సిద్ధంగా ఉన్న ఈ పంటలకు వర్షాలతో భారీ నష్టం ఏర్ప డింది. ఖరీఫ్‌లో పంటలేమీ సాగు చేయ కుండా రబీ పంటల పైనే ఆధారపడిన రైతులకు తాజా వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగి ల్చాయి. గుంటూరు జిల్లాలోని డెల్టా ప్రాంతంలో జొన్న, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో సబ్‌ప్లాన్ చట్ట అమలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మత విద్వేషాలను రెచ్చ గొడుతూ దళితులు, ముస్లిములపై దాడు లకు తెగబడుతోందని అన్నారు. దళితులు, మహిళలు, మైనార్టీలపై ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడులు, హత్యలకు వ్యతి రేకంగా ప్రత్యేక చట్టాన్ని రూపొం దించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని పునరుద్ధరించి, రాజ్యాంగ స్ఫూర్తితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కలతో పాటు కుల ప్రాతిపదికపై విడిగా జనాభా లెక్కలు సేకరించాలని, పవర్ ఆఫ్ అటార్నరీ చట్టాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ క్రమబద్ధీకరిం చాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని, కుటుంబానికి 200 రోజులు పని దినాలు, రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. ఈ అంశాలపై చేపట్టే నిరసనలో అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ గుంటూరు జిల్లా కన్వీనర్ ఎన్.కిషోర్‌బాబు, నాయకులు కె.వెంకటయ్య, పి.కృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పలస్వామి, గిరిజన సంఘం నాయకులు బాల్య నాయక్ పాల్గొన్నారు.

చలో అసెంబ్లీపై నిర్బంధం

సిపిఎం జిల్లా కార్యదర్శి రామారావు, కార్యకర్తలకు నోటీసులు - మంగళగిరిలో వామపక్ష నాయకుల అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యమాలు, పోరాటాలను అణిచివేయటానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 1కి వ్యతిరేకంగా వివిధ ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు జిల్లా వ్యాప్తంగా సిపియం నాయకులకు నోటీసులు ఇవ్వటం, అరెస్టులు చేస్తున్నారు. గుంటూరులో సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావుకు పోలీసులు నోటీసులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక హక్కును కాలరాయొద్దని అడిగినందుకు సిపియం, సిపిఐ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేయటం తగదన్నారు. ప్రభుత్వ విధానం అప్రజాస్వామికమన్నారు. మంగళగిరిలో జిల్లా, పట్టణ నాయకుల్ని అరెస్ట్ చేశారు. రాజధాని ప్రాంతంలో నాయకుల్ని పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. తక్షణమే ప్రభుత్వం జిఒ 1ని రద్దు చేయాలని, లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో 1 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీవో నెంబర్ ఒకటి రద్దు పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి వామపక్ష పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు తెలియజేశారు. అందులో భాగంగా మంగళగిరిలో సిపిఎం, సిపిఐ నాయకులను ఆదివారం ముందస్తు చర్యలో భాగంగా పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్ తరలించారు. 41 నోటీస్ ఇచ్చి పంపించకుండా స్టేషన్ లోనే ఉంచడం అన్యాయమని నాయకులు ప్రశ్నించారు. పోలీస్ యాక్ట్ 1861 సెక్షన్ ప్రకారం ఆంధ్రప్రదేశ్లో ర్యాలీలు, రోడ్ షోలు, సభలు, సమావేశాలు జరగకుండా ప్రభుత్వం జీవో నెంబర్ 1 తీసుకురావడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. అరెస్టు కాబడిన వారిలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ %ఎష్ట్రవఅస్త్రుఎఝ%, సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నాయకులు ఏ ప్రభాకర్, నందం బ్రహ్మేశ్వర రావు తదితరులు ఉన్నారు. వీరితోపాటు టిడిపి నాయకులైన దామర్ల రాజు, తోట పార్థసారథి, అబ్దుల్ మజీద్, షేక్ రియాజ్‌నూ ఆదివారం సాయంత్రం అరెస్టు చేసి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు.

గుంటూరు సిపిఎం కార్యాలయంలో రామారావుకు నోటీసులు ఇస్తున్న పోలీసు

ప్రత్తిపాడులో సిడిపిఒకు వినతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ఈనెల 20న చలో విజయవాడ జయప్రదం చేయమని ప్రత్తిపాడు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు కె అనిత, టి జ్యోతి రాణి పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని జరపకాలంగా ఉన్న అంగన్వాడి సంస్థలు పరిష్కరించాలని ఈ నెల 20 జరిగే విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చలో విజయవాడకు హాజరు అవుతామని తెలియజేస్తూ ప్రతిపాడు ప్రాజెక్టు సిడిపిఓ సుజాతకు యూనియన్ నాయకత్వం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజ కుమారి, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

నిరసనపై నిర్బంధం

చలో విజయవాడకు వెళ్లొద్దని నాయకులకు నోటీసులు - ముందస్తు అరెస్టులు

తమ న్యాయమైన డిమాండ్లు సాధించుకోవడానికి విజయవాడ ధర్నా చౌక్‌లో సోమవారం నిరసన తెలపడానికి అంగన్వాడీలు సిద్ధమయ్యారు. అయితే ప్రభుత్వం ముందుగా అనుమతి తీసుకున్న అంగన్వాడీలకు చలో విజయవాడ వెళ్లవద్దని నోటీసులు ఇచ్చింది. ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయడంతో నిరసనపై నిర్బంధంపై వారు మండిపడుతున్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్లు అంగన్‌వాడీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ చలో అసెంబ్లీకి పిలుపునిచ్చింది. చలో అసెంబ్లీకి ఎటువంటి అనుమతులు లేవని, వెళ్లకూడదని, వెళ్లే తగిన చర్యలు తీసుకుంటామని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, నాయకులు బూరుగ వెంకటేశ్వర్లుకు తాడేపల్లి ఎస్ఐ నారాయణ ముందస్తు నోటీసులు ఆదివారం అందజేశారు.

తాడేపల్లిలో నోటీసులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండల సిపిఎం నాయకులు బోట్ల రామకృష్ణను ఆదివారం రాత్రి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడకు సోమవారము జరగనున్నటువంటి కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మేడికొండూరులో అరెస్టు వారెంట్

నంబూద్రిపాద్ ఆశయలను కొనసాగించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

ఇఎంఎస్ నంబూద్రిపాద్ తన జీవితాంతం పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, వారి ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. నంబూద్రిపాద్ 25వ వర్ధంతి సభ స్థానిక బ్రాడీపేటలోని సిపియం కార్యాలయంలో నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు యండి.అక్బర్ పూలమాల వేసి నివాళులర్పించారు. నంబూద్రిపాద్ 1957లోనే కేరళ ముఖ్యమంత్రిగా ఎన్నికై భూ సంస్కరణల చట్టం అమలు చేసి, పేదలకు భూమి పంచారని తెలిపారు. సిపియం జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారని, కమ్యూనిస్టు ఉద్యమంలో అతివాద, మితవాద విచ్ఛిన్నకర విధానాలకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. నేటి తరం ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, నాయకులు బైరగాని శ్రీనివాసరావు, ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

నంబూద్రిపాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎండి అక్బర్

బహిరంగ ప్రకటన
శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి,
తెనాలి వారి కోర్టులో
సక్సెషన్ ఓపి నెం:21/2023

బిట్వీన్:
వరికూటి వెంకటరమణ మరియు ఇద్దరు ఇతరులు. ...పిటిషనర్లు
ఎదిరి
పబ్లిక్ ఎట్ లార్జ్ ...రెస్పాండెంట్లు

నా క్లయింట్లు అయిన 1) వరికూటి వెంకట రమణ, భర్త లేటు వరికూటి సాంబశివరావు, 2) వరికూటి వెంకటకృష్ణ, తండ్రి లేటు వరికూటి సాంబశివరావు మరియు 3) ప్రసాదం తేజశ్రీ, తండ్రి లేటు వరికూటి సాంబశివరావు అను వారలు పై నెంబరు పిటీషన్ ను దాఖలు చేసికొని వున్నారు. ది.8-9-2017 వ తేదీన వరికూటి సాంబశివరావు గారు ఇంటిస్టేటుగా మరణించినారని, వారికి నా క్లయింట్లు అయిన పైవారలు మాత్రమే వారసులనీ, వేరే వారసులు ఎవ్వరూ లేరని, కావున తమకు వారసత్వ ధృవీకరణ పత్రమును జారీ చేయమని కోరుతూ నా క్లయింట్లు అయిన పై వారలు పై నెంబరు పిటీషనును కోర్టులో దాఖలు చేసుకొని వున్నారు. అందుగురించి ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల అట్టి వారు ది. 6-4-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తెనాలి వారి కోర్టు ఎదుట స్వయముగా కానీ లేదా ప్లీడరుగారి ద్వారా కానీ హాజరు అయి, తమకు ఉన్న అభ్యంతరములు శ్రీ కోర్టువారికి తెలియపరచుకొనవచ్చును.

ఇట్లు
జి.యస్. నాగేశ్వరరావు,
పిటిషనర్ల తరపు న్యాయవాది.
సెల్ నెం: 9703759523.

IN THE COURT OF THE M.A.C.T.CUM I ADDL. DIST. JUDGE AT MAHABUBNAGAR
O.P.NO:399 of 2021

Between:
Nallaganti Ramesh ...**Petitioner**
And
Ch.Kotaiah and others ...**Respondents**
To
Ch.Kotaiah, S/o Papaiah, aged about major, 0cc: Driver of Lorry bearing No.AP-16-TB-9542, R/o. H.No.7-633, Kothapet, Mangalagiri, Guntur District, A.P., State.
Respondent No.1

Take notice of the fact that in the above O.P filed for compensation U/s. 166 M.V.Act, 1988 against you and another and it is posted on 27-03-2023 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble court on 27-03-2023 at 10.30 AM, the case will be decided as expate against you.

//By order of the court//
S.SRISAILAM GOUD B.A.LL.B.
Advocate, H.No.5-3-21/3, Goud's colony
Raichur Road Mahabubnagar
Cell No.9989321558

విసికె జాతీయ అధ్యక్షులు తిరుమావలవన్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-తెనాలి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు, తమిళనాడులోని చిదంబరం నియోజకవర్గ ఎంపీ తిరుమావళవన్‌కు తెనాలిలో ఘన స్వాగతం లభించింది. కొల్లిపరలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణకు ఆయన ఆదివారం రైల్లో తెనాలి చేరుకున్నారు. వైసిపి కౌన్సిలర్లు గెడ్డటి సురేంద్ర, ఝాన్సీవాణి నేతృత్వంలో రైల్వే స్టేషన్ వద్ద తిరుమావళవన్‌కు ఘన స్వాగతం లభించింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో, భారీ ర్యాలీ నడుమ ఆయనను కొల్లిపరకు తోడ్కొని వెళ్ళారు. ముందుగా ఆయన స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉపరాష్ట్రపతి బాబుజగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. తెనాలి నుంచి కొల్లిపరకు సాగిన ర్యాలీలో తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాలకు చెందిన యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అక్కిదాసు కిరణ్‌కుమార్, డాక్టర్ కారుమంచి రవికుమార్, ఎస్సీ, ఎస్టీ బిసి ఐక్యవేదిక నాయకులు, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆంబోతు పొడవడంతో వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణంలో రహదారిపై వెళుతున్న వృద్ధురాలిని ఆంబోతు పొడవడంతో గాయాలయ్యాయి. స్థానిక శ్రీనివాస మహల్ థియేటర్ ఎదురుగా బజారు నుండి ఇంటికి నడుచుకుంటూ వెళుతున్న మంద చిట్టెమ్మ అనే వృద్ధురాలని రోడ్డుపై తిరుగుతున్న ఆంబోతు పొడవటంతో తలకు బలమైన గాయం తగిలింది. ఆమెను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స జరుపుతున్నారు. మాచర్ల పట్టణంలో ఆవులు విచ్చల విడిగా రహదారుల వెంట తిరుగుతూ వాహన రాకపోకలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా చిరు వ్యాపారలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. కాయలబండ్లపై, కూరగాయల మార్కెట్లో షాపులపై ఎగబడి తింటూ ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. చీకటి పడితే ప్రధాన రహదారి పైనే పడుకొని వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తుంటాయి. గతంలో ఆంబోతు రోడ్డుపై వెళుతున్న వ్యక్తిని పొడవడం తోలారీ కిందపడి మృతి చెందాడు. మరి కొంతమంది కూడా ఆవులు బారినపడి గాయాలు పాలయ్యారు. అధికారులు రహదారిపై విచ్చలవిడిగా తిరుగుతున్న ఆవులను అదుపు చేయాలని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

రైలు కింద పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రమాదవశాత్తు యువకుడు రైలు కింద పడి మృతి చెందాడు. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి పంచాయతీ పరిధిలోని వావిలాల నగర్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ ప్రమాదంలో వావిలాల నగర్‌కు చెందిన భాగ్యరాజు (48) మృతి చెందాడు. అవివాహితుడు కావటం మానసిక స్థితి సరిగా లేకపోవడంతో సోదరుడు గురు నందన్ వద్ద వుంటున్నాడు. రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు మాచర్ల- గుంటూరు రైలు కింద పడి మృతి చెందాడు.

ఉండవల్లి రైతుల ఆందోళన

ప్రజాశక్తి-తాడేపల్లి

సిఆర్‌డిఎ అధికారుల వైఖరిని నిరసిస్తూ ఆదివారం ఉండవల్లి రైతులు అమరావతి కరకట్ట వద్ద గల భూముల వద్ద ఆందోళన చేపట్టారు. సిఆర్‌డిఎ అధికారుల వైఖరికి నిరసనగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూమిపై హక్కు గల మాకు సిఆర్‌డిఎ వైఖరి తీవ్ర అభ్యంతరకరంగా ఉందని విమర్శించారు. తమ భూముల్లో తమకే హక్కు లేకుండా పాలేరులుగా మారుస్తున్న సిఆర్‌డిఎ వైఖరి దుర్మార్గమన్నారు. ఇప్పటి వరకు రైతులకు ఎటువంటి నష్టపరిహారమూ చెల్లించకుండా పొలాల్లోకి రావడం ఏమిటని ప్రశ్నించారు. రైతుల పొలంలోకి దౌర్జన్యంగా రావడమే కాకుండా మీ పొలాలు మేము తీసేసుకున్నాం అంటూ రైతులకు నోటీసులివ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక విఆర్ఒ పదేపదే రైతులకు ఫోన్‌లు చేసి అనేక ప్రశ్నలు అడుగుతూ వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అటు సిఆర్‌డిఎ అధికారులు ఇటు రెవెన్యూ అధికారులు గత తొమ్మిది సంవత్సరాల నుండి మమ్మల్ని తీవ్ర ఇబ్బందులు పెడుతూ వేధిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు బాధితులకు సరైన నష్టపరిహారం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. అంతవరకు తమ భూములు ప్రభుత్వానికి ఇచ్చేయ ప్రసక్తేలేదని, సిఆర్‌డిఎ అధికారుల తీరుపై న్యాయ పోరాటానికి కూడా సిద్ధమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి ఆంజనేయులుతో పాటు బాధిత రైతులు పాల్గొన్నారు.

వడగండ్ల వాన..

ప్రజాశక్తి - నరసరావుపేట : పంట చేతికందే దశలో వచ్చిన వర్షాలు తమను నిలువునా ముంచాయని రైతులు వాపోతున్నారు. రొంపిచర్ల మండలం ఎడ్వర్డ్‌పేట, చాకలికుంట తదితర గ్రామాల్లో మొక్కజొన్న, దాళ్వ వరి పంటలు కొద్దిరోజుల్లో రైతుల చేతికి రానున్నాయి. ఈ దశలో

ఎడ్వర్డ్‌పేటలో పడిపోయిన మొక్కజొన్న పొలం వద్ద రైతు

వర్షం రావడంతో పంటతో ఉన్న పైరంతా నేలవాలింది. నరసరావుపేట మండలంలోని పెట్లూరువారిపాలెం, ఇక్కుర్రు తదితర గ్రామాల్లో సాగులో ఉన్న పండ్ల తోటలనూ తాజా వర్షం, గాలులు దెబ్బతీశాయి.

నరసరావుపేట ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద నిలిచిన నీరు

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆదివారం వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. కొద్దిసేపు కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయం, వద్ద కాసు కృష్ణారెడ్డి రహదారి, కడియాల హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్డుపైకి వచ్చి దుర్గంధం వెదజల్లింది. మరోవైపు వడగండ్లను చూసిన చిన్నారులు కేరింతలు కొట్టారు. వాటిని ఏరుకుని మురిసిపోయారు.

ప్రజాశక్తి - నాదెండ్ల : మండలంలోని అమీన్ సాహెబ్ పాలెంలో వడగండ్ల వాన కురిసింది. మరోవైపు మూడ్రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో మిర్చి, శనగ పంటలు దెబ్బతిన్నాయని, మిర్చి కుళ్లిపోతోందని, ఎంత నష్టం వస్తుందో అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు.

మహాధర్నాకు వెళ్లొద్దని నోటీసులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట : విజయవాడలో సోమవారం నిర్వహించే అంగన్వాడీల మహాధర్నాకు వెళ్లకుండా పోలీసులు నియంత్రిస్తున్నారని సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు విమర్శించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలప్పుడు పోలీసులు స్థానిక సిఐటియు కార్యాలయానికి వచ్చారని, నోటీసులు ఇచ్చి ధర్నాకు వెళ్లొద్దంటూ సంతకాలు చేయించుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇటువంటి నిర్బంధాలు మానుకోవాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా పలువురు అంగన్వాడీలు, నాయకులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.

గురజాల ప్రాజెక్టు పరిధిలో నోటీసులు ఇస్తున్న పోలీసు

పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం

- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్
- జిల్లాలో పలుచోట్ల ప్రథమ వర్థంతి సభలు
- స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు

నరసరావుపేట, మాచర్ల, ముప్పాళ్ల మండలం మాదలలో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నరసరావుపేట

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం, మహిళలకే కాకుండా అందరికీ నిత్య స్ఫూర్తిగా నిలుస్తారని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. స్వరాజ్యం ఆశయాలను కొనసాగించాలని, ఆమె చూపిన బాటలో పయనించాలని చెప్పారు. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని పలుచోట్ల సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలకు నాయకులు, సిపిఎం శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని కోటప్పకొండ రోడ్డులో ఉన్న పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ప్రాంగణంలో సభ నిర్వహించగా సిపిఎం జిల్లా నాయకులు డి.శివకుమారి అధ్యక్షత వహించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు నాట కమ్యూనిస్టు ఉద్యమాల్లో, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న ప్రముఖ మహిళల్లో మల్లు స్వరాజ్యం అగ్రభాగాన నిలిచారని, చివరివరకు పేదల కోసం పని చేశారని అన్నారు. భూస్వామ్య వ్యవస్థపై పోరుబాట సాగించి పోరాటంతో పాటు నిజాం నవాబు అరాచకాలకు ఎదురు నిలిచి భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం కీలక పాత్ర పోషించారని చెప్పారు. సిపిఎం జిల్లా నాయకులు డి.శివకుమారి, జి.మల్లీశ్వరి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో పుట్టినా ఆర్భాటాలకు పోకుండా దొరలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. విప్లవ గేయాలతో నృత్యాలతో ప్రజల్లో చైతన్యం నింపారన్నారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, నాయకులు ఈవూరి మస్తాన్‌రెడ్డి, ఎవికె దుర్గారావు, హుస్సేన్, జన విజ్ఞాన వేదిక నాయకులు సుభాష్ చంద్రబోస్, ఐద్వా నాయకులు ఎం.కవిత, ఫాతిమా, విజ్ఞాన కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మాజీ నాయకులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోట సాయికుమార్, రాజు, నాయకులు టి.వంశీకృష్ణ, కె.నవిత, కె.రమాదేవి, జ్యోతిష్, సిద్దు, రాఘవ, చైతన్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో స్వరాజ్యం చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మల్లు స్వరాజ్యం పోరాట పటిమను వివరించారు. బి.మహేష్, వెంకటరత్నం, వై.సురేష్, శోభన్ కుమార్, లక్ష్మయ్య, ఎన్.లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన ధీర వనిత మల్లు స్వరాజ్యం అని ఐద్వా పట్టణ కార్యదర్శి గద్దె ఉమశ్రీ అన్నారు. స్థానిక పుతుంబాక భవన్లో నిర్వహించిన వర్ధంతి సభకు ఐద్వా జిల్లా కార్యదర్శి జి.రజిని అధ్యక్షత వహించగా ఉమశ్రీ మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం అతి చిన్న వయసులోనే వ్యవసాయ కూలీల సమస్యలపై సమ్మెకు నాయకత్వం వహించారని అన్నారు. పోరాట క్రమంలో రహస్య జీవితం గడిపారని చెప్పారు. సభలో వివిధ సంఘాల నాయకులు డి.విమల, కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, ఎం.హరిపోతురాజు, కె.రమాదేవి, సత్యవతి, ఎం.రమాదేవి, జి.నాగలక్ష్మి, కుమారి పాల్గొన్నారు.

సత్తెనపల్లి, చిలకలూరిపేటలో నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదల గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. స్వరాజ్యం చిత్రపటానికి నాయకులు కె.సాంబశివరావు పూలమాలలేశారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా, పీడిత ప్రజల కోసం వీరోచిత పోరాటం చేశారని స్వరాజ్యాన్ని కొనియాడారు. సభలో సిహెచ్.నాగమల్లేశ్వరరావ, పఠాన్ సైదాఖాన్, ఐ.సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పండరీపురంలోని సిపిఎం కార్యాలయంలో సభ నిర్వహించారు. చిత్రపటానికి ఐద్వా నాయకులు పి.భారతి తదితరులు నివాళులర్పించారు. నాగేశ్వరమ్మ, లక్ష్మి, ఇందిరా, శ్యామల, సిపిఎం నాయకులు పి.వెంకటేశ్వర్లు, ఎస్.బాబు, ఎం.విలన్స్, గణేష్, ఫైరోజ్ పాల్గొన్నారు.

కళాకారులతోపాటు ప్రేక్షకులకూ బహుమతులు

ఈనెల 31, ఏప్రిల్ 1, 2 తేదీల్లో 20వ జాతీయ స్థాయి నాటిక పోటీలు

ప్రజాశక్తి - యడ్లపాడు

పుచ్చలపల్లి సుందరయ్య జాతీయస్థాయి 20వ తెలుగు సాంఘిక నాటిక పోటీలు ఈ ఏడాది మార్చి 31, ఏప్రిల్ 1, 2వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రమైన యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో కమిటీ సభ్యులు విలేకర్లకు వివరాలు వెల్లడించారు. నిర్వాహకులు ముత్తవరపు సురేష్‌బాబు మాట్లాడుతూ శ్రీరామనవమి మరుసటి నాడే పోటీలు ప్రారంభమై మూడ్రోజులపాటు ఉంటాయన్నారు. మే 19, 20 తేదీల్లో సుందరయ్య వర్ధంతి సందర్భంగా కమిటీ ఆహ్వాన నాటికల పోటీల్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏటా క్రమం తప్పకుండా నిర్వహించే ఈ కళాప్రదర్శనలకు కోవిడ్ నేపథ్యంలో రెండేళ్లు నిర్వహించలేదని, గతేడాది నుంచి మళ్లీ ఆహ్వాన నాటికల ప్రదర్శనలు కాకుండా జాతీయస్థాయి పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టామని, రెండ్రోజులకు బదులు మూడ్రోజులపాటు 9 ప్రదర్శనలు ఉంటాయని, ఇవన్నీ జాతీయస్థాయి తెలుగు నాటికల పోటీల్లో ప్రదర్శితమై బహుమతులు సాధించినవే అని వివరించారు. సమాజాన్ని పీడించే రుగ్మతలపై సంధించే అస్త్రాల వంటి కళారూపాలని అన్నారు.

ప్రతి నాటిక ఆధునీక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, వినూత్న సెట్స్ రూపకల్పనతో వేటికవే పోటాపోటీగా ఉంటాయని, త్వరలోనే పోటీ నాటికలను ఎంపిక చేసి ప్రకటిస్తామని అన్నారు. పోటీల నిర్వహణలోనూ వైవిధ్యం ఉంటుందన్నారు. ఈ కళల పండుగకు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రాలు, ప్రత్యేక కూపన్లు కమిటీ సభ్యులు అందిస్తారని చెప్పారు. ప్రతిరోజు నాటిక ప్రదర్శన ముగియగానే ఆ ప్రదర్శనకు వచ్చిన ప్రేక్షకుల నుంచి వచ్చిన కూపన్లను డ్రాతీసి ప్రతిరోజు పది మందికి అక్కడే బహుతులు ప్రదానం చేస్తామన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలను వ్యవహరించే విషయంలోనూ కొత్త విధానం చేపట్టామన్నారు. జర్నలిజం, కళాసంస్థ, రచన, దర్శక, నటుల్లో ప్రముఖులు ఉంటారన్నారు. వీరితో పాటు మరికొన్ని రంగాలకు చెందిన 12 మందిని ప్రజాన్యాయ నిర్ణేతలుగా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రదర్శనల్లో ఉత్తమమైన నాటికల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రతి నాటిక రచయిత, ప్రదర్శన పారితోషికం, జ్ఞాపికలు ఇస్తామని తెలిపారు. కళాకారుణులకు ఆడపడుచు లాంఛనాలతో కానుకలిచ్చి సత్కరిస్తామన్నారు. సమావేశంలో పుచ్చలపల్లి సుందరయ్య నాటకోత్సవ కమిటీ నిర్వాహకులు నూతలపాటి కాళిదాసు, జరుగులు శంకరరావు, ముత్తవరపు పద్మారావు పాల్గొన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న నిర్వాహకులు

పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యంకు ఘన నివాళి

తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో

గుంటూరు సుందరయ్య నగర్

పాత గుంటూరు

పెదనందిపాడులో

పెదకాకాని

తాడేపల్లి సుందరయ్యనగర్‌లో

మంగళగిరి మండలం కాజలో

తెనాలిలో

ప్రజాశక్తి-గుంటూరు

భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వీరవనిత మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. ఆదివారం బ్రాడీపేటలోని సిపియం కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు బి.శ్రీనివాసరావు అధ్యక్షతన మల్లు స్వరాజ్యం వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం మహిళలు, వ్యవసాయ కార్మికులు, పేదల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారని, నాటి నిజాం నవాబు పీడనకు వ్యతిరేకంగా ఉద్యమించారని, అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికికృషి చేయటమే నిజమైన నివాళి అని చెప్పారు. సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యన్. భావన్నారాయణ మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించేందుకు నేటి తరం కృసి చేయాలని చెప్పారు. ప్రపంచం ఆర్థిక సంక్షోభం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని, ప్రజల్లో తిరుగుబాటు వచ్చే అవకాశాలు ఉన్నాయని, పాలక వర్గాల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తొలుత మల్లు స్వరాజ్యం చిత్రపటానికి సిపియం సీనియర్ నాయకులు ఆది నికల్సన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపియం నాయకులు యం.డి.అక్బర్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కళాధర్, సిపియం నాయకులు కె. సుధీర్, వై.కష్ణ, షేక్.ఖాశీం షహీద్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో: స్థానిక 41వ వార్డులోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో సిపియం శాఖ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఆది నికల్సన్ పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నగర కమిటీ సభ్యులు షేక్.ఖాసిం షహీద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు గోనే లూథర్‌పాల్, సిపియం నాయకులు షేక్.మస్తాన్‌వలి ప్రసంగించారు. కె.ఆంజనేయులు, నాయుడు పద్మ, ఎస్.పద్మనాభుడు పాల్గొన్నారు.

బాలాజీ నగర్‌లో..: స్థానిక పాతగుంటూరులోని బాలాజీ నగర్ 6వ లైనులో, మాచిరాజువారి వీధి, చంద్రయ్య నగర్, శ్రామిక నగర్‌లలో ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్థంతి కార్యక్రమం నిర్వహించి, ఆమె చిత్రపటానికి మహిళలు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, నాయకులు కృష్ణకుమారి, ఆదిలక్ష్మి, జె.మధుర, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు పోరాటాలు అనివార్యం అని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. ఆదివారం ఎం టి ఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం లో గల కె.వి భవన్లో సిపిఎం పార్టీ సభ్యులు, సానుభూతిపరుల స్థాయి సమావేశం కేరళ మాజీ ముఖ్యమంత్రి ఈఎంఎస్ నంబూద్రి పాద్ 25వ వర్ధంతి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతిని పురస్కరించుకొని జరిగింది. ముందుగా ఈఎంఎస్ నంబూద్రి పాడ్, మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వాన అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటుపరం చేశారని అన్నారు. దీంతో కార్మిక వర్గ సంక్షేపం ఏర్పడిందని ఆయన అన్నారు. సంక్షోభం కారణంగానే దేశంలో వివిధ వర్గాల కార్మికులు సమ్మెలు చేస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను తీసుకువచ్చి అమలు చేయడమే కాక, దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. లౌకికవాదానికి తూట్లు పొడిచే విధంగా పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య , సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, బత్తుల సంసోను, కంచర్ల సాంబశివరావు, వడ్డేశ్వరం పున్నయ్య, మేడూరి పాములు, మహిళా సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కొండపల్లి యశోద, డివైఎఫ్ఐ నాయకులు పల్లె భార్గవ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా ఆది వారం సిపిఎం పెదకాకాని మండల కమిటీ ఆధ్వర్యంలో పెదకాకాని సిపిఎం కార్యాలయంలో స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ మహిళల హక్కుల మల్లు స్వరాజ్యం కోసం నిరంతరం పోరాటం చేసిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను నేడు ఆవులంభిస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా ఉద్యమాలను తీవ్రతర చేయడమే స్వరాజ్యంకు ఘనమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి బాబురావు, ఏ నాగేశ్వరావు, వి సాగర్, ఆటో యూనియన్ నాయకులు కే ఏడుకొండలు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చిలురువూరు గ్రామంలో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఆమెచిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, నాయకులు వల్లభనేని సాంబశివరావు, యం. కోటేశ్వరరావు కె.మరియమ్మ బి. దుర్గ ఆర్. పాప జి.బాలచంద్రుడు డి నాగేశ్వరరావు కె ప్రభుదాస్ బి రాజు వి. మహేష్ యం. బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ పట్టి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా మహిళల అభ్యున్నతి కోసం తుదిశ్వాస వరకు పని చేసిన మల్లు స్వరాజ్యం నేటి తరానికి ఆదర్శమని ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు నివాళులర్పించారు. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి ఆదివారం పట్టణంలోని లీలా సుందరయ్య కలావేదికపై నిర్వహించారు. ముందుగా స్వరాజ్యం చిత్రపటానికి తాడేపల్లి మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి పూలమాలలు వేసి నివాళు లర్పిచారు. ఈ సందర్భంగా వెంకట్రావు, శ్రీనివాస కుమారి మాట్లాడుతూ నీ బాంచన్ దొర కాళ్లు మొక్కుతా అనే బడుగు జీవులను తుపాకీ పట్టించిన ధీర వనిత స్వరాజ్యం అని కొనియాడారు. పేరులోనే స్వరాజ్యం ఉన్న ఆమె దేశ స్వాతంత్ర్యం కోసం సమగ్రత కోసం మొక్కవోని దీక్షతో పని చేశారని చెప్పారు. తన అన్న నరసింహారెడ్డి, భర్త మల్లు వెంకటనరసింహారెడ్డిలతో కలిసి తుది వరకు కమ్యూనిస్టు జీవితాన్ని కొనసాగించారని చెప్పారు. పచ్చి మతోన్మాద పాక్షిస్టు ప్రభుత్వం అధికారంలో ఉన్న నేటి తరుణంలో మల్లు స్వరాజ్యం లాంటి నేతలు లేకపోవడం బాధాకరమన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అర్పించే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ కార్యదర్శులు బూరుగ వెంకటేశ్వరావు, దొంతిరెడి వెంకటరెడ్డి, కె.గడ్డెన్న, కొట్టె కరుణాకరరావు, పి.గిరిజ, కె.ప్రభాకర్, శాస్త్రి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మేడుకొండూరు

మండల కేంద్రమైన మేడికొండూరులో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేడికొండూరు సిపిఎం పార్టీ గ్రామ శాఖ నివాళులర్పించింది. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బొట్ల రామకృష్ణ, పేరేచర్ల పార్టీ నాయకులు ఎస్ కే భాష, టి షరీఫ్ ,ఎస్ కె బాజీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం కాజ గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం మల్లు స్వరాజ్యం వర్ధంతి సభను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆమె స్ఫూర్తిని కొనియాడారు. స్వరాజ్యం పోరాట పటిమ ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఈదా ప్రతాపరెడ్డి అధ్యక్షత టి. ప్రసాద రెడ్డి, ఆళ్ల సాంబీ రెడ్డి, కుమార స్వామి, అప్పారావు, ఎ .ప్రకాశరావు, భీమిరెడ్డి కోటేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక బాధ్యత నిర్వహించి, వందలాది పల్లెల విముక్తి పోరాటంలో పాల్గొన్న వీరవనిత మల్లు స్వరాజ్యమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈ మని అప్పారావు అన్నారు. పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో ఆదివారం సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు, తొలుత మల్లు స్వరాజ్యం చిత్రపటానికి మండల సిఐటియు కార్యదర్శి ఫణిదం భువనేశ్వరి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్పారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 13 ఏళ్ల వయసులో ప్రజా ఉద్యమంలోకి అడుగుపెట్టి వ్యవసాయ కూలీల సమస్యల మీద పోరాటం చేశారని, ఆంధ్ర మహాసభ ఉద్యమంలోనూ, అనేక మహిళా సమస్యల మీద పోరాటం సాగించారని తెలిపారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో నేడు మతోన్మాద, కార్పొరేట్ శక్తులపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, కందుల శ్రీనివాసరావు, జంపని రామారావు, చుక్క యానాదులు, మద్దూరి రమణ, దేవరకొండ శీను, కాపు వెంకట సుబ్బారావు, కొత్త వెంకట శివరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి:

ప్రజా ఉద్యమాల సారధి, సిపిఎం పార్టీ అగ్రనాయకురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సభ ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్ అద్యక్షతన జిగిర సభలో తొలుత స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భ:గా బాబుప్రసాద్ మాట్లాడుతూ వీరనారి మల్లు స్వరాజ్యం ప్రజా ఉద్యమాల్లో కీలకంగా వ్యవహిరించేవారన్నారు. తెలంగాణాలోని ప్రజావ్యతిరేక పాలనను తిప్పికొడుతూ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం పాత్ర అనిర్వచనీయమన్నారు. పార్టీ సినీయర్ నాయకులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ స్వరాజ్యం ఎమ్మెల్యేగా శాసనసభలో అడుగుపెట్టి భూసంస్కరణలు, మిగులు భూమి పేదలకు పంపిణీ అంశాలపై పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్‌వలి, కె.రవికుమార్, ఎం.శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో

మేడికొండూరులో

నీటి వ్యాపారం.. ప్రమాదంలో ప్రజారోగ్యం..

- ఎక్కడబడితే అక్కడే వాటర్‌ప్లాంట్లు
- అనుమతుల్లేవు.. నిబంధనలు అసలే ఉండవు
- సాధారణ బోరు నీటిలో రసాయనాలు కలిపి విక్రయం
- డబ్బాలకు మూతలైనా లేకుండానే రవాణా

ప్రజాశక్తి - నరసరావుపేట

పురపాలక సంఘం పరిధిలో శుద్ధి నీటి పేరిట నీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇళ్లు, హోటళ్లు, చిన్నచిన్న దుకాణాల్లో సైతం శుద్ధ జలాన్నే వినియోగిస్తుండడంతో వీటికి సరఫరా చేయడానికి వాటర్ ప్లాంట్‌లు పెరిగిపోయాయి. అనుమతులు లేవు, నిబంధనలు అసలే పాటించవు. పురపాలక సంఘానికి రూ.వందల్లో నామమాత్రపు ఫీజు చెల్లించి నిర్వాహకులు మాత్రం రూ.లక్షలు గడిస్తూ ప్రజారోగ్యానికి చేటు తెస్తున్నారు. సాధారణ బోరు నీటిలో రసాయనాలు కలిపి వాటిని సరిగా శుభ్రం చేయని డబ్బాల్లో నింపి అమ్ముకుంటున్నారు. అయినా సంబంధిత శాఖాధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో 2 లక్షలకు పైగా జనాభా నివసిస్తున్నారు. వీరికితోడు ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం వేలాది మంది వచ్చిపోతుంటారు. పురపాలక సంఘం సరఫరా చేస్తున్న నీరు వాసన వస్తుండడం, నలకలు ఉండడంతో పట్టణంలోని ఎక్కువ శాతం మంది తాగలేకపోతున్నారు. ఒక అంచనా ప్రకారం పట్టణంలోని 90 శాతం మంది ప్రజలు వాటర్‌ప్లాంట్ల నుండి సరఫరా అయ్యే నీటినే తాగుతున్నారు. పట్టణంలో 200 వరకూ ప్లాంట్లు ఉంటాయని అంచనా. 20 లీటర్ల డబ్బా రూ.15-20 వరకు అమ్ముతున్నారు. పట్టణంలోని ఒక మనిషి రోజుకు సగటున ఐదు లీటర్ల నీటిని తాగినా 10 లక్షల లీటర్ల నీరవుతుంది. అంటే రోజుకు 50 వేల డబ్బాలను వాటర్‌ప్లాంట్‌లు అమ్ముతున్నాయి. వాటి ద్వారా ఆయా ప్లాంట్లకు ఒక్కరోజు వచ్చే మొత్తం ఆదాయం రూ.7.50 లక్షల నుండి రూ.10 లక్షల వరకూ ఉంటుంది. వేసవి రానున్న నేపథ్యంలో ఈ వ్యాపారం మరింత పుంజుకోనుంది.

నిబంధనలకు నీళ్లు

వాణిజ్య పరమైన విద్యుత్ ద్వారా ఏర్పాటు చేసిన బోరునుండే వాటర్‌ప్లాంట్‌లు నీటిని తోడుకోవాల్సి ఉంటుంది. ప్రతిప్లాంట్ ఐఎస్ఐ, బిఎస్ఐ గుర్తింపు ఉండాలి. పట్టణంలో అయితే పురపాలక సంఘం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అయితే పంచాయతీల ద్వారా ఎన్ఒసి, డిఎన్ఒ అనుమతులు తీసుకోవాలి. నీటిలో రసాయన శాతాన్ని లెక్కించే నిపుణుడు అందుబాటులో ఉండి ప్రతి వాటర్‌ప్లాంట్‌లో మైక్రో బయాలజీ, బయో కెమికల్ పరీక్షలు నిర్వహించాలి. నీటిని నిల్వ చేసే క్యాన్లు ట్యాంకులను ప్రతిరోజు శుభ్రం చేయాలి. వాటికి మూతలు తప్పనిసరిగా ఉండాలి. ఈ ప్లాంట్లలో పని చేసే సిబ్బంది 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. కానీ పట్టణంలోని ప్లాంట్‌లు ఈ నిబంధనలేమీ పాటించడం లేదు. కొన్ని వాటర్‌ప్లాంట్‌ల నిర్వాహకులు ఇంటి అవసరాలకు వేసిన బోర్ల నుండి నీటిని తోడి వాటిల్లో రసాయనాలు కలిపి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అపరిశుభ్రంగా ఉన్న డబ్బాల్లోనే నీటిని నింపి సరఫరా చేస్తున్నారు. అయినా అధికారుల తనిఖీలు గాని, చర్యలు గానీ లేకపోవడం గమనార్హం.

తనిఖీలు చేయాలి

వేసవి దష్ట్యా ప్రస్తుతం నీటి వినియోగం పెరుగుతుంది. ప్రజారోగ్యాన్ని కాపాడ్డం కోసం వాటర్‌ప్లాంట్లను సంబంధిత అధికారులు తరచూ తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. నిర్వాహకులకు తగు చూచనలు చేసి శుద్ధమైన నీటిని సరఫరా చేసేలా చూడాలి. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి.

షేక్ సిలార్ మసూద్, సిపిఎం పట్టణ కార్యదర్శి, నరసరావుపేట.

ఆ నీరు తాగితే రోగాలే

మినరల్ వాటర్‌లో మినరల్స్ ఏమీ ఉండవని, సరిగా శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయని ఎముకలు, కీళ్ళు, జాయింట్ రీప్లేస్‌మెంట్ వైద్యులు చెబుతున్నారు. ఈ నీరు తాగితే ఎముకలు, కీళ్ల నొప్పులు వస్తాయని, ఎముకలు పెళుసుబారతాయని, గ్యాస్ట్రిక్ సమస్యలూ తలెత్తి కాలేయం, మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మానవ శరీరానికి అవసరమైన కాల్షియం, మెగ్నీషియం, సోడియం, పాస్ఫరస్, సల్ఫర్, ఇవేమీ శుద్ధి చేసిన నీటిలో ఉండవని అంటున్నారు. సాధారణ నీటినే వడగట్టుకుని కాచి చల్లార్చి తాగడం మంచిదంటున్నారు.

పడిపోయిన మొక్కజొన్న పైరును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి రామారావు

మొక్కజొన్న పైరును నిలబెట్టుకోండి..

ప్రజాశక్తి-ఈపూరు

వర్షాలతో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి ఆర్.రామారావు ఆదివారం పరిశీలించారు. బొగ్గరం, కొండయపాలెం గ్రామంలోని మొక్కజొన్న పైరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మూడు, నాలుగు మొక్కలను కలిపి నిలబెట్టి కట్టుకుంటే కోత సమయంలో ఇబ్బందులు ఉండవని రైతులకు సూచించారు. పంట దెబ్బ తినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు.

'ఎఎన్‌యు వీసీని తొలగించాలి'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి వచ్చిన సినీదర్శకుడు రాంగోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలను తెలుగు మహిళ నాయకులు ఖండించారు. ఈ మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా తదితరులు ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. విద్యార్థులను పక్కదారి పట్టించేలా, మహిళలను, ఉపాధ్యాయులను కించపరిచేలా వర్మ వ్యాఖ్యలున్నాయని అన్నారు. అలాంటి వ్యక్తిని అకడమిక్ ఎగ్జిబిషన్‌కు ముఖ్యఅతిథిగా వర్సిటీ ఎలా పిలిచిందని మండిపడ్డారు. విద్యార్థులకుల ఎలాంటి సందేశం ఇవ్వాలని వైస్ ఛాన్సలర్ భావించారని ప్రశ్నించారు. రాంగోమాల్‌వర్మతోపాటు అతని వ్యాఖ్యలను సమర్థించిన వీసీ రాజశేఖర్‌పైనా చర్యలు తీసుకోవాలన్నారు. రామ్‌గోపాల్ వర్మను అరెస్టు చేయాలని, వీసీని ఆ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

చిలకలూరిపేట ప్రెస్‌క్లబ్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రెస్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని స్థానిక ఏలూరు సిద్దయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. అధ్యక్షులు సైదయ్య మహమ్మద్ రఫి, ప్రధాన కార్యదర్శి కె.సుధాకరరావు, సహాయ కార్యదర్శి చప్పిడి భాలస్వామి, కోశాధికారి ఆత్తోట శ్యామ్ కుమార్, ఇతర సభ్యులతో క్లబ్ గౌరవాధ్యక్షులు పిట్టల శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీని జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ అధినేత జాన్‌సైదా, జనసేన నాయకులు పెంట్యాల బాలాజీ సత్కరించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు తలహాఖాన్, ఎంపిపి బి.శంకర్రావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్.కోటి, ప్రముఖ వ్యాపార వేత్త రత్నారెడ్డి, కౌన్సిలర్ జె.సుబ్బారావు, జి.శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు జయరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం.రాధాకృష్ణ, సీమాంధ్ర శ్రేయస్సు సమితి రాష్ట్ర అధ్యక్షులు అల్లాబక్షు, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బి.భగత్‌సింగ్, వంగవీటి రంగా - రాధా మిత్రమండలి నాయకులు, పెద్ద శివాలయం బోర్డు చైర్మన్ చంద్రశేఖర్, గెట్‌ఫిట్ నిర్వాహకులు షేక్ ఇమ్రాన్, దర్యావలి (శివమణి) పాల్గొన్నారు.



బెజగం రవికుమార్‌కు పురస్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తనపల్లి పట్టణానికి చెందిన బెజగం రవికుమార్‌కు విశ్వకర్మ జాతీయ పురస్కారం లభించింది. గుంటూరులో నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారాన్ని రవికుమార్‌కు ప్రదానం చేశారు. పౌరాణిక కళా రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు కళా సామ్రాట్ విశిష్ట పురస్కారం, జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి : శ్రీధర్

టిడిపి శ్రేణులతో కలిసి వెళ్తున్న కొమ్మాలపాటి శ్రీధర్

ప్రజాశక్తి - బెల్లంకొండ

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన బెల్లంకొండకు ఆదివారం వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో మిర్చి, మామిడి, మునగ, బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక 2 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా ద్వారా తెలుస్తోందని అన్నారు. తాజా పరిస్థితులతో ప్రధానంగా కౌలురైతులు అవస్థ పడుతున్నారని, వీరిని తక్షణం ఆదుకోవాలని, ఆర్థిక సాయం ఇవ్వాలని కోరారు. పల్నాడు ప్రాంతంలో మిర్చి రైతుల బాధలు వర్ణనాతీతమని, కళ్లాలమీద పంట నీటిపాలై రైతులు కన్నీరు పెడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు.

ప్రజాశక్తి-దాచేపల్లి

వర్షంతో దెబ్బతిన్న పంటలను టిడిపి రాష్ట్ర క్రమశిక్షణ విభాగం అధ్యక్షులు గుంటుపల్లి నాగేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. ప్రభుత్వాధికారులు, మార్కెట్ యార్డ్ కమిటీ, ఎమ్మెల్యే తదితరులు మిర్చి కళ్లాలను పరిశీలించాలని, రైతులను జరిగిన నష్టాన్ని అంచనా వేసి తక్షణమే ఆదుకోవాలని కోరారు. టిడిపి హయాంలో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు మార్కెట్ ధర ఆధారంగా రైతులకు పరిహారం అందించామని చెప్పారు. కార్యక్రమంలో టి.శ్రీనివాసరావు, బి.బద్రి, వి.తిరుమల కుమార్, పి.భాస్కరరావు, ఎన్.పుల్లయ్య పాల్గొన్నారు.

పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

ప్రచారంలో జీవీ ఆంజనేయులు, ఇతర నాయకులు

వైసిపిని ఓడించేందుకు ప్రజలు సిద్ధం : టిడిపి

ప్రజాశక్తి - నూజెండ్ల

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపు అందుకు నిదర్శనమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని కంభంపాడులో టిడిపి మండల అధ్యక్షులు మీసాలు మురళీకృష్ణ అధ్యక్షతన 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలంటూ ప్రచారం చేసుకుంటున్న సిఎం మరోవైపు పన్నుల భారం మోపుతున్నారని విమర్శించారు. సహజ వనరులను దోచుకుంటున్నారని, సరుకుల ధరలను నియంత్రించడం లేదని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించకుండా నట్టేట ముంచారన్నారు. గ్రామాల్లో అభివృద్ధే లేదనాన్నరు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని పొలిటికల్ రియల్ ఎస్టేట్ చేస్తూ భూములను కాజేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం చేతగాని ఎమ్మెల్యే.. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.చంద్రశేఖర్, జి.వెంకటేశ్వర్లు, ఎం.అనీలు, వెంకట్రావు, వి. పేరయ్య, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు

'చలో ఢిల్లీ' కోసం విస్తృత ప్రచారం

గుంటూరు నగరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల మహాధర్నా విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు నాయకులు, కార్యకర్తలు ఆదివారం గుంటూరు నగరంలో పలు కాలనీల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. కార్మికులు, ఇతర పేదలకు కంపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రభుత్వ విధానాలు, పర్యవసానాలను వివరించారు. ఈ సందర్భంగా సిఐటియు గుంటూరు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేళ్ల కాలంలో నిత్యావసరాలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచిందని, రకరకాల ట్యాక్సుల పేరుతో ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన ఉద్యమం సందర్భంగా వారికి ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీకి, రైతులకు ఎరువులపై సబ్సిడీలు, ఆహార సబ్సిడీలు కుదించారని విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తోందన్నారు. ఈనేపథ్యంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఇతర అన్ని వర్గాల ప్రజలూ ఢిల్లీ మహాధర్నాలో పాల్గొని ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నగర నాయకులు నక్క మస్తాన్,హేమలత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు

ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పెదనందిపాడులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి, ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ బిజెపి అధి కారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలపై మరింత పన్నుల భారం మోపి మధ్యతరగతి, సామాన్య ప్రజలు జీవించలేని స్థితికి తెచ్చారని, ప్రభుత్వ రంగ ఆస్తులను తెగ నమ్ముతోందని, కార్మికుల హక్కు లను కాల రాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. అన్ని పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేయాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతు అప్పులను రద్దు చేయాలని, అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని మొదలైన డిమాండ్లు చేశారు. కార్య క్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు కందుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాకుమాను మండలంలో కరపత్రాలు ఆవిష్కరించి, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈమని అప్పారావు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.రమేష్ బాబు, ముద్దన వెంక టేశ్వర్లు, కార్మిక సంఘం సభ్యులు తులసి వెంకట్రావు, వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్

కాకుమాను మండలంలో..

తుళ్లూరులో..

పెదనందిపాడులో..

దొప్పలపూడి రమేష్ బాబు, కందుల శ్రీనివాసరావు ఫణిదం భువనేశ్వరి, రైతు సంఘం నాయకులు జంపని రామారావు ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకట సుబ్బారావు, కొత్త వెంకట శివరావు, కౌలు రైతు సంఘం నాయకులు చుక్క యానా దులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు మద్దూరి రమణ, దేవరకొండ శ్రీను, పాల్గొన్నారు. కౌలు రైతు సంఘం నాయ కులు కార్యదర్శి ఎం.భాగ్యరాజు కోరారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ఆదివారం విట్ యూనివర్సిటీ వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆటో కార్మి కులతో సమావేశం నిర్వహించారు. భాగ్యరాజు మాట్లాడుతూ, వ్యవ సాయ నల్ల చట్టాలను దొడ్డిదారిలో అమలు చేయాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.

20న ఫిరంగిపురం నుండి 'ఆకలి పోరు' యాత్ర

ప్రజాశక్తి-ఫిరంగిపురం

గ్రామపంచాయతి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 20వ తేదీ సోమవారం ఉదయం 6 గంటలకు ఫిరంగిపురం నుండి గుంటూరు కలెక్టరేట్ వరకు గ్రామపంచాయతి కార్మికుల ఆకలి పోరు యాత్ర (పాదయాత్ర) జరుగుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి అన్నారు.పంచాయతి కార్మికుల కోర్కెలకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. నేతాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేలకు తక్కువ లేకుండా అందరికీ జీతాలు ఇస్తానని వాగ్దానం చేసిందని, నేటికీ గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు మూడింట రెండు వంతుల మందికి రూ.6 వేల లోపు జీతం చెల్లిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో లక్షలాదిమందికి 10వేల చొప్పున వివిధ పథకాల కింద ఉచితంగా సొమ్ము చెల్లిస్తున్నామని ప్రకటించుకుంటున్న ప్రభుత్వం కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు నెలకు పదివేలు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. ఈ జీతాలు కూడా ఐదు నుండి పది నెలల వరకు చెల్లించకపోతే కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. టెండర్ విధానం రద్దు, కనీస వేతనాలు చెల్లింపు, గ్రీన్ అంబాసిడర్లకు ప్రభుత్వమే 10వేలు జీతం ఇవ్వాలని ఇతర సౌకర్యాల అమలు కోసం ఫిరంగిపురం మండల కేంద్రంలో మార్చి 13 నుండి 18 వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వాటికి కొనసాగింపుగా 20వ తేదీన ఆకలి పోరుయాత్ర జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు ఎస్.కె మస్తాన్ వలి, మండల అధ్యక్షులు సిహెచ్ రామారావు గ్రామ కార్యదర్శి అనోక్ పాల్గొన్నారు.

'ఆ ముగ్గురిపై చట్టపరంగా చర్యలు తీసుకోండి'

ప్రజాశక్తి-మంగళగిరి

ఎస్సీ మాదిగ కుటుంబసభ్యులపై కక్ష కట్టి ఇబ్బంది పెడుతున్న అగ్రవర్ణాలకు చెందిన బండ్లమూడి ఉదయలక్ష్మి, లాయర్ ఇలా మధుబాబు, పెదకాకాని సిఐ బండారు సురేష్ బాబులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ అమరావతి రాజధాని రాష్ట్ర కన్వీనర్ మల్లవరపు నాగయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగయ్య మాట్లాడుతూ పెదకాకానికి చెందిన వరి కుంట ప్రసన్నకుమారి, భర్త రోశయ్యలను ఉదయలక్ష్మి, మధుబాబు, సిఐ వేధిస్తున్నా రని అన్నారు. 2020 సంవత్సరం ఆగస్టు 16వ తేదీన రోశయ్యకు చెందిన రాజేష్ ఫ్యాన్సీ అండ్ కూల్ డ్రింక్ షాప్‌లో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రిపూట చోరీకి పాల్పడ్డారు. వస్తువులు, నగదు, స్థలం డాక్యుమెంట్లు, అదే విధంగా పల్లె కాశయ్యకు చెందిన స్థలం డాక్యుమెంట్లు ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేసి కేసు నమోదు చేశారని చెప్పారు. రోశయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకూ నిందితులను అరెస్టు

మాట్లాడుతున్న మల్లవరపు నాగయ్య

చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు.చోరీకి గురైన డాక్యుమెంట్లను తీసుకున్న ఉదయలక్ష్మి , తాము రూ. 50 లక్షలు కట్టాలంటూ కోర్టు నుండి డిక్రీ తీసుకొచ్చి తమను ఇబ్బంది పెడుతోందని ఆరోపించారు. ఆమెకు అనుకూలంగా లాయర్ మధు బాబు సహకరించడంతో తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. కేసు విచారణ చేసిన సిఐ సురేష్ బాబు, వారిని అరెస్ట్ చేయకపోవడంతో వారు తమ కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారని, తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. వారి నుండి తమకు ప్రాణ రక్షణ కల్పించాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో పులిదాసు , ఈపూరి ఆదాం, వైసిసి నాయకులు కొదమల కుమార్, ఎస్సీ ఎస్టీ కన్వీనర్, ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ-ఆంధ్రప్రదేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటెల్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి- మేడికొండూరు: విద్యార్థినీ, విద్యార్థులు కష్టంతో కాకుండా, ఇష్టంతో కృషి, పట్టుదలతో చేసే ప్రతి పనిలోనూ మంచి విజయాలు దరిచేరతాయని రిటైర్డ్ హైకోర్టు జడ్జి డాక్టర్ కేజీ శంకర్ అన్నారు. మండలంలోని పేరేచర్ల ఇంటెల్ పబ్లిక్ స్కూల్ 24 వ వార్షికోత్సవ వేడుక శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కేజీ శంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా చదువు ద్వారానే తమ స్థితిగతులు మారతాయని, తమ అభిరుచులకు అనుగుణంగా మంచి ఉన్నతమైన లక్ష్యాన్ని పెట్టుకొని రాణించాలని అన్నారు. కార్యక్రమానికి అఖిల్ హై స్కూల్

డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూతల్లిదండ్రులు ప్రతి పనిలోనూ కష్టపడటం అలవాటు చేయాలని అన్నారు. అనంతరం రిటైర్డ్ లా విద్యా బోధకురాలు, కేజీ శంకర్ భార్య కృష్ణకుమారి మాట్లాడారు. కార్య క్రమంలో ఇంటెల్ హై స్కూల్ ప్రిన్సిపల్ కోనూరి అశోక రాణి జయకుమార్ పాల్గొన్నారు.

అనంతవరంలో ప్లకార్డులు చేతబూనిన చిన్నారులు

రాజధానిగా అమరావతిని కొనసాగించండి

ప్రజాశక్తి - తుళ్లూరు

' అమరావతే మన రాజధాని..' అంటూ చిన్నారులు నినదించారు. ఆదివారం పాఠశాలలకు సెలవు రోజు కావడంతో చిన్నారులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ 'జై అమరావతి' అంటూ రైతులు, మహిళలతో గొంతు కలిపారు. రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొన సాగించాలని డిమాండ్ చేస్తూ రైతులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారంతో 1188వ రోజుకు చేరాయి. తుళ్లూరు, వెలగపూడి, వెంకటపాలెం, నెక్కల్లు,అనంతవరం, ఉద్దండరాయునిపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు అమరావతినే రాష్ట్ర ఏకైక రాజ ధానిగా స్వాగతిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవం గ్రహించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి అమరావతి రాజధాని సాధనే తమ లక్ష్యమని నినాదాలు చేశారు.

ఆపిల్ హైస్కూల్‌లో ఫేర్‌వెల్

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఆపిల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఆదివారం 10వ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గత సం వత్సరము 10వ తరగతి పరీక్ష ఫలితాలలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినటువంటి ఆపిల్ స్కూల్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహముని అందజేశారు. అందులో భాగంగా ప్రథమ స్థానం సాధించినటువంటి పూర్ణచంద్రరా వుకు ఆపిల్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఇమ్మడి రవికుమార్ 25 వేల రూపాయల నగదు ప్రోత్సాహం అందజేశారు. ద్వితీయ స్థానం సాధించిన బోడపాటి యశస్వినికి రూ. 10 వేలను పేరేచర్ల ఆర్ఆర్ బట్టల షోరూం అధినేత చదలవాడ రమేష్ బాబు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోర భాగుల అజయ్ కుమా రు ఏవో శాంతి పాల్గొన్నారు.

రద్దు చేసిన సర్వీసుల పునరుద్ధరణకు వినతి

ప్రజాశక్తి-తెనాలి

డిపో పరిధిలో రద్దుచేసిన సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో డిపో మేనేజర్‌కు ఆది వారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరరావు మాట్లాడుతూ తెనాలి-గుంటూరు నాన్‌స్టాప్ సర్వీసులను ఎలాంటి బహిరంగ ప్రకటన లేకుండా రద్దు చేశారన్నారు. తెనాలి నుంచి గుంటూరుకు ఎంతో మంది ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రయాణిస్తుం టారని, వాటిని రద్దు చేయటంతో ద్వారా దాదాపు అరగంట సమయం వృథా అవుతుందన్నారు. అలాగే, తెనాలి నుంచి తిరుపతికి ఉదయం 6.15 గంటలకు ఉన్న ఎక్స్‌ప్రెస్ సర్వీసుకు సంబధించి అద్దె కాంట్రాక్టు గడువు పూర్తయిన కారణంగా సర్వీసును రద్దు చేశారన్నారు. తెనాలి నుంచి ఆ సర్వీసులో ఒంగోలు, నెల్లూరు వంటి దూరప్రాంతాలకు నేరుగా ప్రయాణించే ఉద్యోగులు, వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. నేరుగా ఉన్న సర్వీ సు రద్దు చేయటం, దానికి తోడు గుం టూరు నాన్‌స్టాప్ రద్దుతో ఆర్డినరీల్లో ప్రయాణించాలంటే సమయం వృథా అవుతోందన్నారు. బెంగళూరుకు ప్రత్యే క సర్వీసును ఏర్పాటు చేయాలని డిపో మేనేజరును కోరుతూ వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బొమ్మదేవర వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ శంకరరావు, శివరామయ్య, అబ్దుల్ ఆరిఫ్, ఎన్.కమల కుమార్, వి.పేరిరెడ్డి, అబ్రహాంలింకన్ పాల్గొన్నారు.

యడ్లపాడులో శనగ పంటకు నష్టం

గంటపాటు వడగండ్ల వాన

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులో ఆదివారం సాయంత్రం 5.30 గంటల నుండి గంటపాటు వడగండ్ల వాన కురిసింది. అంగళం వరకూ వడగండ్లు పడడంతో శనగ పంట దెబ్బతినే అవకాశంతోపాటు మామిడి తోటల పూత రాలుతోంది. మండలంలో 500 ఎకరాలకు శనగ సాగవగా 300 ఎకరాల్లో పంట ఇప్పటికే ఇంటికి చేరింది. మరో 200 ఎకరాల్లో పంట పొలాల్లోనే ఉంది. మరో 30 ఎకరాల్లో సాగవుతున్న మామిడి తోటల పూత రాలి సాగుదార్లు నష్టాలబారిన పడుతున్నారు. మరోవైపు ఉన్నట్టుండి వచ్చిన వానతో పొలాలకు వెళ్లినవారు, విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. పొలాలకు వెళ్లినవారు ఇంటికెళ్తుండగా, విద్యార్థులు కాలేజీల నుండి ద్విచక్ర వాహనాలపై ఇళ్లకు వెళ్తుండగా వారంతా వడగండ్ల వానతో ఇబ్బంది పడ్డారు.

ఈపూరులో ఒడిసి పట్టిన వడగళ్లు

ప్రజాశక్తి-ఈపూరు : మండలం లోని కొచ్చర్ల, కొండ్రముట్ల, బోడెపూడి వారిపాలెం గ్రామాలలో అల్పపీడన ప్రభావంతో ఆదివారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది. వడగండ్లను కొంతమంది ఉత్సాహంతో వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టగా, మరికొందరు గిన్నెలలో నింపుకున్నారు. ఒక్కసారిగా వడగండ్ల వాన కురవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. మిర్చి కోత కోసిన రైతులు కల్లాలలో ఆరబోసిన మిరపకాయలు తడవకుండా కాపాడుకునేందుకు అవస్థలు పడ్డారు.

ఈదురుగాలులు, వడగళ్ల వానతో కడగండ్లు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆరుగాలం కష్టపడి పండించిన పంటపై ప్రకృతి విరుచుకుపడినది. మరో నెల రోజుల్లో పంట చేతికి వస్తుందని ఆశించిన రైతన్న గుండెలు గుబేలు అనే విధంగా శనివారం రాత్రి అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారం, వర్షానికి మొక్కజొన్న అరటి చేలు నేలమట్టమయ్యాయి. మండలంలోని రేవేంద్రపాడు శృంగార పురం గ్రామాల పరిధిలో ఎక్కువగా నష్టం జరిగినది.

లేత దశలో ఉన్న మొక్కజొన్న చేలు అధికంగా నష్టపోయాయి. పాలు పోసుకునే దశలో ఉన్న కండెలు ఏ విధంగాను ఉపయోగపడవని రైతులంటున్నారు. క్రిందపడిన కండల తింటానికి ఎలుకలు వస్తాయి వాటికోసం పాములు వస్తాయని భయపడుతున్నారు. ఎత్తుగా పెరిగిన మొక్కజన్న గాలి దుమారానికి తట్టుకోలేక పోయాయని రైతులు తెలిపారు.శృంగార పురం గ్రామంలో అధిక భాగం కౌలు రైతులే సాగు చేస్తున్నారు. గత పదేళ్లగా మొక్కజొన్న పంటకు నష్టాలు రాకపోవడం, ధరలుకూడా అనుకూలంగా ఉండటంతో ఎక్కువ మంది కౌలు రైతులు వడ్డీలకు అప్పులు చేసి మరీ మొక్కజొన్న వేశారు. ఎకరాకు రూ.లక్ష ఖర్చు అయినా ఖర్చులు పోను రూ.40వేలు మిగిలుతాయని రైతులు తెలిపారు. దాదాపు ఎకరాకు ఇప్పటిక వరకు రూ.60వేలు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. అకాల వర్షాలకు పాలుపోసుకున్న కంకులతో సహా మొక్కజొన్నా పంట నేల మట్టమయ్యిందని రైతులు వాపోతున్నారు. వివిధ దశలో ఉన్న అరటి తోటలు కూడా నష్టపోయాయి. అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు స్పందించి తమకు న్యాయం జరిగేలా నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుకుంటున్నారు

దుగ్గిరాల మండలంలో అకాల వర్షాలకు నేల వాలిన మొక్కజొన్న

రూ.3లక్షల అప్పు చేశాను

నల్లూరి అబ్రహాం, కౌలు రైతు

గత ఆరు సంవత్సరాల నుండి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాను. ప్రస్తుతం మూడు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఇప్పటికి దాదాపు రూ.3లక్షలు ఖర్చు అయ్యింది. బ్యాంకులు కౌలు రైతునని అప్పులుకూడా ఇవ్వలేదు. నమ్మకం మీద వడ్డీలకు అప్పులు తెచ్చి వ్యవసాయం చేశాను. అకాల వర్షాలకు విరిగిపడిన చేలో కండెలు ఏ విధంగాను పనికి రావని వాపోతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

మేకపోతుల రామారావు, కౌలు రైతు

వడగళ్లతో వచ్చిన వర్షం, గాలి క్షణాల్లో పంట నేలపాల్జేసింది. ఐదెకరాలు కౌలు చేస్తున్నాను. పంట బాగుంటి. రూ.50వేలు ఎకరాలకు లాభం వస్తుందని ఆశించాను. ఈదురుగాలులు, వడగళ్ల వానతో పంట నేల వాలింది. ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి ఆదుకోవాలి.

ఎర్ర బంగారంపై మచ్చలు

అకాల వర్షాలకు తాలుశాతం పెరిగే అవకాశం

ప్రజాశక్తి పెదకూరపాడు :అకాల వర్షాలకు మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. గత ఏడాది మిర్చి రైతులు భారీ నష్టాలు చవిచూడటంతో ఈ సంవత్సరం కొంత విస్తీర్ణం తగ్గింది. మండలంలో 9వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. సెప్టెంబర్‌లో కురిసి భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. మరల కొత్త మొక్కలు నాటుకున్నారు. ఖర్చు తడిచి మోపెడయ్యింది. నల్ల తామరను తట్టుకుని పంట పండించారు. అకాల వర్షాలతో ఆపంట చేతికొచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

చెట్టు కాయకు మచ్చలు, ఫంగస్

మిరప చేలో కొంత కాయ కోతకు సిద్ధంగా ఉంది. వర్షానికి మిరపకాయలపై మచ్చలు ఏర్పడుతున్నాయి. కాయలు కుళ్ళిపోతున్నాయి. కాయల చివర ఫంగస్ కనిపిస్తున్నాయి. దీంతో రైతులు నష్టపోయే అవకాశం ఉంది.

ఆరబోసిన కాయలకు బూజు

కళ్లంలో పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ పట్టలు కప్పుతున్నారు. వర్షం వచ్చేముందు పట్టలు కప్పటం. మరలా ఎండ వస్తే పట్టలు తీస్తున్నారు. అయినా పట్టలు కింద ఎక్కువసేపు కాయలు ఉంటున్నాయి. దీంతో మిరపకాయలపై మచ్చలు ఏర్పడుతున్నాయి. కాయలు చివర ఫంగస్, బూజు ఏర్పడుతుంది. కాయలు రంగు మారే అవకాశం ఉంటుంది. దీంతో తాలు శాతం పెరుగుతుంది. నాణ్యత లేవని మిరప ప్రస్తుతం క్వింటా ధర 18 వేల నుంచి 23 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు . ధర నిలకడగా ఉంది. నాణ్యత పేరుతో ధరలు తగ్గించే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తాలు శాతం పెరగడంతో ఆదాయం కూడా తగ్గే అవకాశం ఉంది.

నష్టపరిహారం చెల్లించాలి : రైతు సంఘం

అకాల వర్షాల కు నష్టపోయిన మిరప రైతులకు పరిహారం చెల్లించాలని రైతు సంఘం నాయకులు హనుమంతరావు డిమాండ్ చేశారు. వాతావరణ ఆధారిత బీమాను వెంటనే వర్తింపచాలని ఆయన కోరారు. వెంటనే రైతులు ఖాతాల్లో నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మాట్లాడుతున్న పాపినేని శివశంకర్

కవి కోకిలలే కాలుష్యాన్ని కడిగేయాలి

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్

ప్రజాశక్తి-గుంటూరు

కవి కోకిలలే ప్రపంచంలోని కాలుష్యం కడిగేయాలని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో అమరావతి సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు డాక్టర్ రావి రంగారావు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం, ఉగాది కవి సత్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో పాపినేని శివశంకర్ మాట్లాడుతూ కవులు ప్రపంచాన్ని ప్రేమించాలని, విశ్వ శాంతి కోసం రచనలు చేయాలని పిలుపు ఇచ్చారు. మనుషులకు కళంకం అంటించే బేదభావాలు సాహిత్యంలో పనికి రావన్నారు. ప్రభుత్వాలకు పురస్కారాలు ఇచ్చేటప్పుడు ప్రాంతాల పట్టింపులు ఉండరాదని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతలపాటి మోహన మురళీ కష్ణ, సరికొండ నరసింహరాజు, శిఖా ఆకాష్, పేరిసెట్ల శివకుమార్, దొండపాటి నాగజ్యోతి శేఖర్, ఈపూరి వెంకటరెడ్డి, బలభద్రపాత్రుని ఉదయ శంకర్, తంగిరాల సోనీ, షేక్ కాసింబి, గోలి హనుమచ్ఛాస్త్రి, డాక్టర్ రామడుగు వెంకటేశ్వర శర్మ, సోమేపల్లి వెంకట సుబ్బయ్యను డాక్టర్ పాపినేని శివశంకర్, సంస్థ కన్వీనర్ పింగళి భాగ్య లక్ష్మి, కార్యక్రమ నిర్వాహకులు యర్రగుంట్ల పాణిరావు, ఎస్‌హెచ్ఒ అధ్యక్షులు డాక్టర్ టి.సేవాకుమార్, సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఎస్వీ లక్ష్మీనారాయణ తదితరులు సత్కరించారు.

జిల్లాకు రూ.32.08 కోట్లు విద్యాదీవెన విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా ఉండటం కోసం జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్‌టీఆర్ జిల్లా తిరువూరు నుంచి జగనన్న విద్యా దీవెన పథకం 2022 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి నిధులను వర్చువల్ విధానంలో విడుదల చేసే కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెరహెనీక్రిస్టినా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో 37,228 మంది విద్యార్థులకు రూ.32,08,32,746లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా 2019-2020 నుంచి 37,228 మంది విద్యార్దులకు రూ.562.06 కోట్లను వారి తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గనిక ఝాన్సీరాణి, ఏ.పి.విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్ సహాయ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ యం. పురుషోత్తం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్.సజీలా, ఏ.పి ఎన్‌ఆర్‌ఈడీసీ డైరెక్టర్ కే.చిన్నపురెడ్డి, ఏపిటిడిసి డైరెక్టర్ పఠాన్ జమీరా బేగం, స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్.అబీదా బేగం, కష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కె.నిర్మల, జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్ర శేఖరరావు, ఎస్సీ వెల్ఫేర్ డీడీ మదుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం జిల్లాలో విద్యాదీవెన పథకం నిధుల మెగా చెక్కును లబ్దిదారులకు అందచేశారు.

మెగా చెక్కును లబ్దిదారులకు అందచేస్తున్న కలెక్టర్ తదితరులు

పది విద్యార్థులకు ఉచితంగా బస్సు సౌకర్యం

ప్రజాశక్తి-తాడేపల్లి

వచ్చే నెలలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు హాజరయే విద్యార్థులకు ఎపిఎస్ ఆర్‌టిసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. విద్యార్థులు వారి హాల్‌టికెట్లు చూపించి ఎక్కడ నుంచి ఎక్కడికైనా పరీక్ష రాసే కేంద్రం వరకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. దీనిని విద్యార్థులు వినియోగించుకోవాలని విజయవాడ రీజియన్ ఆర్‌టిసి అధికారులు కోరారు.